50 వేలమంది రైతులతో మోటర్లు నడిపిస్త

రాష్ట్రం రణరంగమైనా రైతులకు నీళ్లిస్తా

గోదావరిలో 20వేల క్యూసెక్కుల ప్రవాహం దాటాక పంపింగ్ ప్రారంభించాలి

బరాజ్ అవసరం లేకుండానే ఎత్తిపోయొచ్చు ● కేసీఆర్‌ను బద్నాం చేయాలనే నీళ్లెత్తడం లేదు

ప్రజల నోట్లో మట్టికొడతమంటే ఊరుకోం ● మేడిగడ్డ వద్ద 48 టీఎంసీలు వదిలిపెట్టారు

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కంపెనీ కట్టిన మిడ్‌మానేరు కట్ట కొట్టుకపోయింది

మేం పెట్టాలంటే అప్పుడు కేసు పెట్టకపోదుమా ● బీఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు ప్రశ్న

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): గోదావరిలో 20 వేల క్యూసెక్కుల వరద దాటినంక కన్నెపల్లి పంపుహౌజ్ ద్వారా నీళ్లు ఎత్తకుంటే తానే 50 వేలమంది రైతులతో వెళ్లి మోటార్లు నడిపిస్తానని బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హెచ్చరించారు. గోదావరిలో నీళ్ల ప్రవాహం ప్రారంభమయ్యాక మేడిగడ్డ బరాజ్‌తో సంబంధం లేకుండానే నీళ్లను ఎత్తిపోయవచ్చని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు, లోయర్‌మానేరు కళకళలాడుతయని, నీళ్లు ఎత్తకుండా ప్రజల నోట్లో మట్టి కొడుతమంటే చూస్తు కూర్చోబోమని, వీళ్లను పండబెట్టి తొక్కి మోటార్లు నడిపిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్ల తెలంగాణభవన్‌లో మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడుతూ.. ''కాళేశ్వరం ప్రాజెక్టు ఏదో జరిగిందని, కేసీఆర్‌ను, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే కుట్రతోనే మేడిగడ్డ దగ్గర నీళ్లను ఎత్తిపోయడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసుకోవాలి. గోదావరి స్టార్ట్ కాంగనే ఎట్లా ఎత్తిపోయాల్నో, దాని కోసం రెడీకండి. లేకుంటే మే రెడీ అవుతం. ఎట్లా చేయాల్నో అట్ల చేస్తం. రాష్ట్రం రణరంగమైనా మంచిదే. అసలు కాళేశ్వరం గురించి, ఆ ప్రాజెక్టు గురించి వీళ్లకు తోక తెల్వదు.. తొండం తెల్వదు. ఇప్పుడు ఉన్నోడికీ ఏమీ తెల్వదు. కాళేశ్వరానికి మూడు బరాజ్‌లు ఉన్నయ్. గోదావరి, ఉపనదుల మీద కట్టినవి, వాటితో పాటు అన్ని బరాజ్‌ల మీద కలిపి 300 పిల్లర్లు ఉంటయి. మూడు బరాజ్‌లు కలిపి 200 గేట్లు ఉంటయ్. కాంగ్రెస్ పార్టీ నాయకుల అసమర్థత వల్ల దశాబ్దాల పాటు సమైక్యపాలకులు ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టారు. మిడ్‌మానేరు, ఎల్లంపల్లి బరాజ్‌ను అసంపూర్తిగా పెట్టారు. వాటిని మేము ఆగమేఘాల మీద పూర్తిచేసినం. ఒక సీజన్‌లో మేం పనిచేస్తుంటే, మాచారెడ్డి మండలంలో 25 సెంటీమీటర్ల వర్షం కురిసి పెద్ద వరద వచ్చి మిడ్‌మానేరు కట్ట కొట్టుకొనిపోయింది. అది కట్టినోడు ఏవడండి? ఇవ్వాళ అడ్డంపొడుగు మాట్లాడే మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. వాళ్ల అమ్మ పేరు ఉండే కంపెనీ కట్టింది. మేము చిల్లర గాండ్ల లెక్క చేయలేదు. ఆగమేఘాల మీద కాళేశ్వరం పూర్తికావాలని, రైతులకు నీళ్లు రావాలని, తాగునీరు, సాగునీటి బాధ పోవాలని ఆరాటపడ్డం. ఆనాడు కోమటిరెడ్డి కంపెనీ మీద కేసు పెట్టలే. మేము కేసు పెట్టకపోదుమా? జైల్లో వేయకపోదుమా? మీ లెక్క చిల్లర కథ చేయాలంటే చేయకపోదుమా? ఆ రోజు ప్రభుత్వం మా చేతుల్లో లేకుండేనా? దరిద్రుడు పోనీలే అని చెప్పి వదిలేసినం. ప్రాజెక్టు నింపి నిలబెట్టాం. నిండా నింపి గంగమ్మలా తయారు చేశాం. బ్రిడ్జి మీదికెళ్లి పోతుంటే రెండుపక్కల చూస్తే భయమయ్యే పరిస్థితి పెట్టినం. అంత అద్భుతంగా నీళ్లు కనపడేది. సముద్రం లాగా కనపడేది. దాన్ని మీరు ఎడారి చేశారు. నాశనం చేశారు. మీ తెలివి తక్కువ తనం, అసమర్థత వల్ల ఇలా అయింది.

కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెదిరలో బస్సులో నుంచి బయటకు వచ్చి రైతులకు భరోసా కల్పిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

కాళేశ్వరం పని అయిపోయింది అన్నవు కదా. గాయత్రీ పంపు ఎందుకు ఎత్తినవు? ఎట్ల వచ్చినయి నీళ్లు. కాళేశ్వరం లేనిదే వచ్చినయా?
-కేసీఆర్

తపస్సు చేసినట్టు మేడిగడ్డను కనిపెట్టినం

గోదావరిల నీళ్లు వచ్చేదే, నీళ్లు దోరికేదే ప్రాణహితల. ఇంకోకాడ నీళ్లు లేవు. ప్రాణహిత దాటి నంకనే ప్రాజెక్టు కట్టాలి. దాని కోసం కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్‌తో కలిసి ఆరు నెలలు తపస్సు చేసినట్టు చేసి మేడిగడ్డను కనిపెట్టినం. లైడార్ సర్వే కావాలంటే అది కూడా చేశాం. దాని డిజైన్ గురించి వీరికి అవగాహన ఉందా? మేడిగడ్డ బరాజ్‌లో గోదావరి పొంగే మూడు మూడున్నర నెలలు గేట్లు అన్నీ ఎత్తే ఉంటయి, ఫ్రీ ఫ్లో ఉంటది. మనకు అవసరమైన నీళ్లు ఎత్తుకుంటాం. కన్నెపల్లి దగ్గర పంపుహౌజ్ తెలివితక్కువతో పెట్టలేదు. మేడిగడ్డ బరాజ్ అవసరం లేకుండానే, నీళ్లు ఎత్తుకునే అవకాశం ఉంటది.

ఆ పాయింట్ పట్టుకున్నదే అందుకు. నంది మేడారం, గాయత్రీ పంపుహౌజ్ నుంచి వరద కాలువ ద్వారా మిడ్‌మానేరు, మిడ్‌మానేరు ద్వారా ఎల్ఎండీకి, మల్లన్నసాగర్‌కు, ఎస్సారెస్పీకి.. ఎటు అవసరం ఉంటే అటు వాడుకునేలా మిడ్ మానేరును ఒక ఖజానా చేసినం. గోదావరిలో నీళ్లు ఎత్తడానికి మేడిగడ్డ బరాజ్ అవసరం లేదు. ఎప్పుడు అవసరం పడుతది అంటే 20-25 వేల క్యూసెక్కుల కంటే ఎక్కువ ఉన్నప్పుడు గేట్లు అన్ని ఎత్తుతాం. బరాజ్‌ల నీళ్లు ఆపరు. మళ్లీ ప్రవాహం 25 వేల క్యూసెక్కులకు తగ్గినప్పుడు నీళ్లు ఆపుతరు. సెప్టెంబర్ మాసం చివర్లో గేట్లు దించుతరు. మొత్తం గేట్లు కూడా దించరు. ఆ చివరి రెండు, ఈ చివరి రెండు వదిలిపెట్టి వచ్చిన నీళ్లు వచ్చినట్లుగా పోయేటట్టు చేసి 9-10 టీఎంసీలు నిలువ ఉండేటట్టు కాపాడుతరు. దాన్ని ఎత్తిపోసుకుంటం. కరెక్టుగా చెరువులు, చెక్ డ్యాంలు, నిండి ఉంటుండే. భూగర్భ జలాలు రీచార్జి అవుతుండే. పంటలు ఎండకుండా ఉంటుండే. మే నెల తరువాత కూడా చెరువులు మత్తళ్లు దుంకినయ్. కాళేశ్వరం కుంగింది అని కేసీఆర్‌ను బద్నాం చేయాలె. ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే చిల్లర కుట్రతోని, ప్రేక్షకుల్లాగా, సన్నాసుల్లాగా చూసుకుంట కూర్చుంటే నీళ్లన్నీ పోయినయ్. ఇప్పుడు కూడా 1500 క్యూసెక్కుల నీళ్లుపోతున్నాయి. కన్నెపల్లి దగ్గర 2200 క్యూసెక్కుల సామర్థ్యంతో 17 పంపులు ఉన్నయి. మేము నడిపిన నాడు కూడా మొత్తం పంపులు నడపం. అవసరాన్ని బట్టి చూసుకుంటూ నడుపతం. ఒక్కసారి ఒక పంపు, రెండో పంపు, మూడో పంపులు నడుపతం. ఇసుక బస్తాలు వేసి కూడా నడపొచ్చు. మొన్న వచ్చిపోయినోడు ఏం చెప్పిండు? రెండు పిల్లర్ల కింద ఇసుక కదిలి, పిల్లర్లు కదిలినయి అని చెప్పిండు. చిల్లర కుట్రలను మనసుల పెట్టుకొని వృథాగా పారే నీళ్లను వదిలిపెట్టిర్రు. ఈ దద్దమ్మలకు చాత కాకపోతే 50 వేల మంది రైతులను వెంబడి వేసుకొని, వీళ్లను పండబెట్టి, తొక్కుకుంట పోయి మేడిగడ్డ కాడ కుర్చీ వేసుకొని ఇవన్నీ నింపుతా. రంది పడకురి అని మొగ్దుంపూర్ కాడ చెప్పిన. దీనిపేరు, దానిపేరు చెప్పి ప్రజల నోట్లో మట్టికొడతమంటే చూస్తూ ఊరుకోబోం. ఎన్నికల తరువాత కాబట్టి మౌనం పట్టినం. గోదావరిలో 20వేల క్యూసెక్కుల వరద దాటినంక నీళ్లు ఎత్తడం ప్రారంభించకపోతే నేనే 50వేల మంది రైతులను వేసుకొని పోతా, వీళ్లను పండబెట్టి తొక్కి మోటార్లను నడిస్తా'' అని ప్రభుత్వానికి కేసీఆర్ హెచ్చరికలు జారీచేశారు.

నిన్న గాక మొన్న గంగానదిలో బ్రిడ్జి కడుతుంటే కూలిపోయింది. నదులల్లో ఇలాంటివి జరుగుతయి. దానికి ప్రళయం బద్దలైనట్టుగా ఒకటే పని కట్టుకొని, యాత్రలు పెట్టి, మాత్రలు పెట్టి పెద్ద కథ చేసి ఇప్పటికి కూడా పిచ్చి కలల్లోనే ఉన్నరు.
-కేసీఆర్

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల - కొండన్నపల్లి గ్రామాల మధ్య నీళ్లు లేని వరద కాలువ పరిస్థితిని బస్సులో నుంచి పరిశీలిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

అయ్యో! వరద కాలువ ఇట్లయ్యిందా?

- **ఎండాకాలంలోనూ నిండుగా ఉండే కాలువ ఎండిపోవడంపై కేసీఆర్ ఆవేదన**
- **సముద్రాన్ని తలపించిన మధ్యమానేరు ఎండిన ఎడారిలా మారడంపై ఆందోళన**

కరీంనగర్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల-కొండన్నపల్లి గ్రామాల మధ్య వరద కాలువను బస్సులో నుంచి పరిశీలించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్రంగా చలించిపోయారు. అయ్యో! వరద కాలువ పరిస్థితి ఇంత దారణంగా తయారయ్యిందా? ఎండాకాలం కూడా నిండుగా నీళ్లతో ఉండేది. ఇప్పుడు పూర్తిగా ఎండిపోయిన దృశ్యాన్ని చూసి ఖిన్నుడయ్యారు. బస్సులోనే ఉన్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ నీళ్లు రాక పంటలు ఎండిపోయిన విషయాన్ని కేసీఆర్‌కు వివరించారు. అక్కడి నుంచి సిరిసిల్ల వెళ్తూ శాభాష్‌పల్లి వద్ద హైలెవల్ వంతన మీదుగా మధ్యమానేరును పరిశీలించిన కేసీఆర్ మరింతగా ఆవేదన వ్యక్తంచేశారు. సముద్రాన్ని తలపించిన మధ్యమానేరు ఇప్పుడు ఎండిన ఎడారిలా మారిందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నీటిమట్టం పూర్తిగా పడిపోవడంతో ముంపునకు గురైన గ్రామాలు బయటపడడాన్ని కేసీఆర్ గమనించారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, బాల్క సుమన్, మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్‌రావు, భానుప్రసాద్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, నాయకులు సర్దార్ రవీందర్‌సింగ్, చల్మెడ లక్ష్మీనర్సింహారావు, కరీంనగర్ మేయర్ వై సునీల్‌రావు ఉన్నారు.

సిరిసిల్లలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగన్నను తన స్థానంలో కూర్చోబెడుతున్న కేసీఆర్, కేటీఆర్

నేను ఇంజనీర్లతో మాట్లాడిన. ఈ సన్నాసులకు తెలివి లేకుంటే, మీ తెలివి ఏం సచ్చింది? నీళ్లు ఎందుకు ఎత్తలేదు అన్నా. సార్ మమ్మల్ని నిరోధించారు సార్. అందులో ఏదో ఉన్నది అని చెప్పి, కావాలనే మీద ఉన్న బరాజ్ నీళ్లు వదిలేశారు. వీళ్ల తెలివి తక్కువతనానికి మేం ఏం చేస్తం సార్ అని చెప్పారు.
-కేసీఆర్

తాబేదార్లకు 7 వేల కోట్లు ధారాదత్తం!

- **మళ్లీ అప్పులు తెచ్చుకున్న రైతులు**
- **అందరికీ ఇంకా అందని రైతుబంధు**
- **ఎవుసం రాష్ట్రంకోసం దీక్ష పట్టినం**
- **రైతుబంధు అదును మీద వేసినం**
- **బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్**

'రైతుబంధు.. చరిత్రలో ఎవ్వరూ వేయలేదు. ఎంతో మంది ముఖ్యమంత్రులు అయినారు. చరణ్‌సింగ్, దేవీలాల్, మహారాష్ట్రలో వసంత్ దాదాపాటిల్.. వాళ్లు స్వయంగా రైతుబిడ్డలే అయినా వాళ్ల నోటి నుంచి ఈ మాటే రాలేదు.
-కేసీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): తాము రైతుబంధు కోసం జమ చేసి ఉంచిన రూ.7,000 కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం తమ కాంట్రాక్టర్లు, తాబేదార్లకు ఇచ్చారని బీఆర్ఎస్ అధ్యక్షుడు కే చంద్రశేఖర్‌రావు విమర్శించారు. రైతుబంధు సాయం ఇవ్వకపోవడంతో రైతులు చక్రవడ్డీకి ప్రైవేటు వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇంకా పూర్తిస్థాయిలో రైతులందరికీ రైతుబంధు సాయం ఇవ్వలేదని, తాము అధికారంలో ఉన్నప్పుడు అదును మీద డబ్బులు వేశామని, అవి రైతులకు ఉపయోగపడ్డాయని చెప్పారు. తెలంగాణ వ్యవసాయ రాష్ట్రం కావాలని తాము దీక్ష పట్టినమని చెప్పారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడారు. 'అశోక్ గులాటీ అనే ఆలిండియా ఎకనామిస్ట్‌తో ఆర్నెల్లు చర్చలు చేసి, రైతులకు మంచి చేయాలంటే ఏం చేయాలని అడిగితే ఒకటే మంచి సలహా చెప్పిండు. కేసీఆర్ గారు.. ఒకటే మాట, మీ ప్రభుత్వానికి ఎంత శక్తి ఉన్నదో నాకు తెలియదు, రైతులకు అన్ని దేశాల్లో ప్రభుత్వాలు సపోర్ట్ చేస్తయి, రైతుకు సపోర్ట్ ఉంటేనే నిలబడే పరిస్థితి ఉంటది. పంటల ధరలు ఎక్కువ, తక్కువ అవుతాయి, వాతావరణ పరిస్థితులు ఒక్కోసారి కలిసిరావు. రకరకాల అరిష్టాలు ఉంటాయి. రైతు నిలబడాలంటే అప్పు తీసుకోని పరిస్థితికి రావాలి. జేబుల నాలుగు పైసలు జమ కావాలి. సొంత పెట్టుబడి పెట్టుకొని కాళ్ల మీద నిలబడే పరిస్థితి ఉండాలని, రైతుల దరిద్రం పోవాలంటే ప్రభుత్వం సాయం చేయాలని చెప్పిండు. ఆ టైంలో చాలా చర్చలు జరిగినయి. యూరియా బస్తాలు కొనిద్దామా అని నేను కూడా అన్నాను. ఈ విషయాన్ని పత్రికలు కూడా రాశాయి. కానీ అశోక్ గులాటీ గారు నాకు చెప్పింది ఏమిటంటే, సార్, నీవు యూరియా బస్తాలు ఇస్తే వానకాలం కోసం తెచ్చినవి మిగుల్తయి. వాటిని అమ్ముకోవాల్సి వస్తది. వాటిని అమ్మారు అనే బద్నాం అవుతారు. అది కాదు, నీవు ఎన్ని డబ్బులు ఇవ్వదల్చుకున్నావో, ఎకరానికి ఇంత అని లెక్కగట్టి డబ్బు సాయం చేయమని చెప్పారు.

చాలా మంది రైతులు చక్రవడ్డీకి అప్పులు తీసుకున్నరు. మీ తెలివి తక్కువతనం వల్లనే. మీరు రైతుబంధు డబ్బులు వేయకపోవడం వల్లనే. ఎప్పుడు వేస్తరో, వెయ్యరో చెప్పకపోవడం. మూడెకరాలు, ఏడెకరాలని రైతులను కన్ఫూజన్‌లో పెట్టినరు.
-కేసీఆర్

అప్పులు తీసుకునేది ఉండకపోతుండే..

సంవత్సరానికి ఎకరానికి రైతుబంధు కింద 10 వేలు మంచి టైంకు వేసేవాళ్లం. అదును మీద వేద్దుం. రైతులు అప్పులు తీసుకునే పరిస్థితి ఉండకపోతుండే. కానీ ఇయ్యాల చాలా మంది రైతులు చక్రవడ్డీకి అప్పులు తీసుకున్నరు. మీ తెలివి తక్కువతనం వల్లనే. మీరు రైతుబంధు డబ్బులు వేయకపోవడం వల్లనే. ఎప్పుడు వేస్తరో, వెయ్యరో చెప్పకపోవడం. మూడు ఎకరాలు, ఏడు ఎకరాలు అని రైతులను కన్ఫూజన్‌లో పెట్టినరు.

రైతుల నోట్లో మట్టిగొట్టారు

మేము జమ చేసిన 7 వేల కోట్లను మీరు కాంట్రాక్టర్లకు, తాబేదార్లకు ఇచ్చారు. రైతుల నోట్లో మట్టికొట్టారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి అప్పుకు డబ్బులు తెచ్చుకున్నరు. ఇయ్యాళ రైతులు ఘోరంగా మునిగిపోయారు. దీనికి ఏవ్వడు జిమ్మేదారి. తెలంగాణ రాష్ట్రం బ్రహ్మాండమైన, బలమైన వ్యవసాయ రాష్ట్రం కావాలని దీక్ష పట్టినం, ఒక పట్టు పట్టినం. వాళ్లకు ఐదారు రకాల వసతులు కల్పించినం' అని కేసీఆర్ చెప్పారు.

ఆనాడు చెట్టుకొకరు గుట్టుకొకరు రైతులు ఆగమయ్యారు. గ్రామాలు వదిలిపెట్టి, వల్లకాదులాగా చేసి ఆటో రిక్షా నడపడానికి, బిల్డింగ్‌లలో పనిచేయడానికి పోయిన రైతులను తిరిగి వాళ్ల గ్రామాలకు వచ్చేటట్టు చేసినం. చిన్న, పెద్ద అన్ని రకాల రైతులను ఆదుకున్నం.
-కేసీఆర్

నాలుగు నెలల్లో ఇంత ఆగమా!

వ్యవసాయం సంక్షోభంలో పడ్డది

రెండు లక్షల రుణమాఫీ ఎక్కడ? ● బ్యాంకుల నోటీసులకు మౌనమేల?

మార్కెట్‌లో తులం బంగారమే లేదా? ● రూ.500 బోనస్ బోగస్ అయింది

హైదరాబాద్‌లో ట్యాంకర్లు ప్రత్యక్షం ● ఓవర్సీస్ స్కాలర్‌షిప్పులు బందుపెట్టిన్రు

1400 మెగావాట్లు యాడైనా షార్టేజేనా? ● వృద్ధులకు రూ.24వేలు ఎగనామం

కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డ కేసీఆర్

గ్రామాల్లో గీత గీసి కాంగ్రెస్ నేతలను నిలదీయాలని పిలుపు

హైదరాబాద్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మండిపడ్డారు. నాలుగు నెలల్లోనే రాష్ట్రాన్ని ఆగం చేశారని దుయ్యబట్టారు. హామీలను అటకెక్కించి పాగల్ పనులతో వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టేశారని ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 4 నెలల్లో కాంగ్రెస్ పాలనా వైఫల్యాలు, ప్రజల సమస్యలను వివరించారు. తొమ్మిదేండ్లు బ్రహ్మాండంగా నడిచిన కరెంటును, ఆరేండ్లు నడిపిన మిషన్ భగీరథను నడిపే తెలివితేటలు ప్రభుత్వానికి లేకుండా పోయాయని దుయ్యబట్టారు. రైతుల నుంచి మహిళల వరకు అందరినీ మోసం చేశారని ఆరోపించారు. ఇదా రాజ్యం నడిపే తీరు? అని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యాఖ్యలు ఆయన మాటల్లోనే..

ప్రతి పంటకు రూ.500 బోనస్ ఇయ్యాలె. రాష్ట్రంలో పండిన ప్రతి పంట కొనాలె. మేం జొన్నలు కొనం, అవి కొనం అంటే కలవదు బిడ్డా. లేకపోతే రైతులు పులుల్లాగా మీ గొంతు కరిచి చంపుతరు జాగ్రత్త.
-కేసీఆర్

జల్దీ తెచ్చుకోండ్రి అన్నడు

ఎన్నికలకు ముందు సీఎం ఏం చెప్పిండు. ఉరుకుండ్రి, లగెత్తుండ్రి, జల్దీ తెచ్చుకోండ్రి, మంచి సమయం మించిన దొరకదు అన్నట్టు అర్రాస్ పాటపాడిండు. డిసెంబర్ తొమ్మిదినాడే సంతకం పెట్టేస్తా రెండు లక్షల రుణమాఫీ చేస్తా అన్నడు. డిసెంబరు 9 పోయి ఎన్నిరోజులైంది. బ్యాంకు అధికారులు వచ్చి డబ్బులు కట్టమని రైతులకు నోటీసులిస్తున్నరు. రాజకీయ నేతల ప్రకటనలతో మాకు సంబంధం లేదంటున్నరు. మరి రైతుల గతి ఏం కావాలె? వ్యవసాయం సంక్షోభానికి గురయ్యే పరిస్థితి కొచ్చింది. ఉలుకు పలుకు లేదు. ఏం చేస్తరో చెప్పరు. రుణమాఫీ సంగతేంది? దీనికి ఎవరు సమాధానం చెప్పాలె? బ్యాంకర్లతో ఎందుకు మాట్లాడతలేరు? వెంటనే తేల్చాలె. లేదంటే వేటాడుతం, వెంటాడుతం. లత్కోరు వాగ్దానాలు చేసి ఇష్టంవచ్చినట్టు నోటికి ఎంతవస్తే అంత చెప్పిండ్రు. బ్యాంకుల నుంచి రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలె.

కర్రుకాల్చి వాతపెడతరు

అన్ని పంటలు మొత్తం కొంటం. అన్నిటికీ బోనస్ ఇస్తమన్నరు. ఈ రోజు పత్రికల్లో చూస్తే జొన్నపంట సగం కొంటరని వచ్చింది. పోయినపంట పోయింది. ఉన్నపంటకు బోనస్ ఇచ్చి కొనుగోలు చేయాలి. వానకాలం వడ్లకు బోనస్ ఇవ్వలే. క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లిస్తమన్నరు, రూపాయి ఇవ్వలే. కొనుగోలు కేంద్రాలు పెట్టినమని చెప్పండ్రు. బోనస్ ఇవ్వకపోతే మీరు బోగస్ అని కర్రుకాల్చి వాతపెడతరు. దీనికేం కోడ్ అడ్డంకి కాదు. చిత్తశుద్ధి ఉంటే ఎలక్షన్ కమిషన్‌కు లేఖ రాయాలి. కానీ రాయరు. మే 13న పోలింగ్ పూర్తయితది. ఆ తర్వాత ఏరైతుది ఎంతుందో తీయండి.పరిహారం కట్టివ్వండి. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టం. రైతులు ఉద్యమానికి సిద్ధంగా ఉన్నారు.

మార్కెట్ల తులం బంగారం దొరుకుతలేదా?

కల్యాణలక్ష్మితో తులం బంగారం కలిపిస్తమని వాగ్దానం చేశారు. ఈ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి మార్కెట్ల తులం బంగారం దొరుకతలేదా? మూడు, నాలుగు తారీకుల్లో విపరీతమైన పెండింగ్లు అయినయి. తులం బంగారం వస్తదని ఆశపడ్డరు. మీకు ఓట్లు కూడా వేశారు. మీకు తులం బంగారం దొరుకతలేదా? ఇది కూడా రెఫరెండం కిందికే వస్తది.

కాంగ్రెస్ ఎగనామం 24 వేలు

బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు మీ మహత్తరమైన ఇందిరమ్మ రాజ్యంలో రెండువందల పింఛన్ ఉండే. వృద్ధాప్య పింఛన్‌ను మేం రెండు వందల నుంచి రెండువేలు చేసినం. రాష్ట్రంలో దాదాపు 30లక్షల వృద్ధాప్య పింఛన్లున్నాయి. మేం రెండువేలిస్తే, మీరు నాలుగువేలేస్తమని ఎన్నికలకు ముందు హామీనిచ్చారు. ఇంట్లో ముసలమ్మ, ముసలాయన ఇద్దరుంటే ఇద్దరికీ తలా నాలుగువేలు ఇస్తామన్నారు. ఇచ్చారా? ఎంత మందికి నామం పెట్టిండ్రు అన్నది ప్రజలు ఆలోచించాలి. ఒక నెల పింఛన్ ఎగవెట్రిండ్రు. రెండోది నాలుగువేలిస్తలేరు. ఇది చాలక సిగ్గులేక మీ పరిపాలనకు రెఫరెండమంటారా? 30 లక్షల కుటుంబాలకు పాత రెండువేలు మినహాయిస్తే, డబుల్ ఇచ్చేది కలుపుకొంటే ఒక్కో ఇంటికి మీరు ఆరు వేలు బాకీ ఉన్నరు.

గ్రామాల్లో గీతగీసి నిలదీయండి

గొర్రెల యూనిట్ల కోసం యాదవ సోదరులు వందలకోట్ల రూపాయలు కట్టారు. ఆ యూనిట్లు ఇస్తరన్న ఆశతో ఉన్నారు. గొర్ల యూనిట్లు బంద్. ఇస్తరా, చస్తరా.. ఏం చేస్తరో చెప్పరు. కాంగ్రెస్‌ను శిక్షించేందుకు యాదవ సోదరులు రెడీగా ఉన్నారు. దళితబంధును మేం 1.30 లక్షలమందికి శాంక్షన్‌చేసినం. మేం పదిలక్షలు ఇచ్చేవాళ్లం. మీరు 12 లక్షలిస్తమని వాగ్దానం చేసిండ్రు. మేం రిలీజ్ చేసిన డబ్బులు ఫ్రీజ్ చేసిపడేసిండ్రు. ఈ మొండి మొద్దునిద్రపోయే సర్కారుకు బడితెలు పట్టుకుని వాయించడమే కరెక్టు. పార్లమెంట్ ఎన్నికల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలను గ్రామగ్రామాన దళిత సోదరులు గీతగీసి నిలదీయండి. ఈ మోసంపై ఈ లక్షా ముప్పైవేల దళితపులులు ఎక్కడిక్కడ గర్జించాలె.

మీ సమర్థత ఏంది? మీ శక్తి ఏంది? మీ తెలితేటలు ఏంది? మీరు ఎంతపాటి సిపాయిలు అనేది కాలమే రుజువు చేస్తది. ఒక్క ఏడాదిలోనే మీ రంగు తేలుతది.
-కేసీఆర్

కరీంనగర్‌లోని మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆటో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు

కేసీఆర్ సార్.. మా గురించీ కొట్లాడండి

- **కేసీఆర్‌కు ఆటో డ్రైవర్ల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందన**

కరీంనగర్, ఏప్రిల్ 5 (నమస్తే తెలంగాణ): 'సార్.. కాంగ్రెస్ తెచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో మా బతుకులు రోడ్డున పడ్డయ్. నాలుగు నెలల్లోనే 40 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలు చేసుకున్నరు. మా గురించి కూడా పోరాడండి' అని ఆటో డ్రైవర్లు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలను సావధానంగా విన్న కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పొలంబాట పర్యటనకు వచ్చిన కేసీఆర్‌ను మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఇంట్లో ఆటో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు కలిసి వినతిపత్రం అందించారు. పదేండ్లపాటు మీ పాలనలో ఆటో కార్మికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతికామని తెలిపారు. కార్యక్రమంలో కరీంనగర్ ఆటో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు బండారి సంపత్ పటేల్, మద్దెల రాజేందర్, నాగుల మహేందర్, టీఆర్ఎస్ కేవీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

ప్రతి ఇంటికి 20 వేల లీటర్ల నీళ్లు ఉచితంగా ఇచ్చినం. ఇయ్యాల ప్రజలకు బిల్లులు వస్తున్నయి. పైగా ట్యాంకర్లు కొనుక్కోవాలి. ప్రభుత్వ పెద్దలారా.. రెఫరెండం అని మీరు అన్నరు కాబట్టి చీము, నెత్తురు, ఏమైనా పౌరుషం ఉంటే హైదరాబాద్ ప్రజలు కర్రుకాల్చి మీకు వాత పెట్టక ముందే మేల్కోండి. ట్యాంకర్లు ఫ్రీగా సప్లయ్ చేయండి.

మిషన్ భగీరథను నడపండి

అన్నింటినీమించి సిగ్గుపడాల్సిన విషయం ఏమంటే.. రాష్ట్రవ్యాప్తంగా పేదల అందరి ఇండ్లలో నల్లా ఉండాలనే ఒక అద్భుతమైన ఆలోచనతో ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చినం. మీ ఇందిరమ్మ రాజ్యంలో, మీ కాంగ్రెస్ రాజ్యంలో మీ మొఖానికి ఎన్నడూ ఇయ్యలే. పేదల కోసం నేను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటిలో నల్లా పెట్టించిన. రోడ్ల మీద లేకుండా చేసినం. బిందెలు కనబడకుండా చేసినం' అని కేసీఆర్ చెప్పారు.

**మీరొచ్చి ఇప్పటికి నాలుగు నెలలైంది. ప్రతి వృద్ధాప్య పింఛన్ మీద కాంగ్రెస్ పార్టీ పెట్టిన ఎగనామం 24వేలు. వాళ్లకు 24వేలు కట్టిచ్చేదాకా వెంటాడుతం. ఇదేనా రెఫరెండమని వృద్ధాప్య పింఛన్‌దారులు కాంగ్రెస్‌కు కర్రుకాల్చి